
# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శుక్రవారం | 25 జూలై 2025 | పేజీలు 8

File No. B/169/2025 Dated:20-02-2025.

FORM-I

NOTICE UNDER THE RULE 3 OF THE ANDHRA PRADESH ASSIGNED LANDS [PROHIBITION OF TRANSFERS] RULES, 1977

To
Sri. Gadila Satyanarayana S/o. Ram Chandraiah
R/o. Bowrampet Village,
Gandimaisamma-Dundigal Mandal.

Whereas, you are found to have assigned lands specified in the schedule below:

And whereas, it has come to notice that you have transferred the said assigned land in contravention of the provisions of the Sub-Section [2] of Section 3 of the Andhra Pradesh Assigned Land [Prohibition of Transfers] Act, 1977;

And whereas, under section 4 of the Act, this land is liable to be resumed to Government for violation of provisions contained in the Section 3 of the Act;

You are hereby directed to show cause within [fifteen] 15 days of receipt of this notice as to why the assignment made to you should not be cancelled and the land be resumed to Government.

THE SCHEDULE

| Village | Sy. No. | Extent Ac-gts | Description of the land | Name of the transferee | Nature of transfer & date | Remarks |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| Bowrampet | 166 | 2-00 | Assigned Land | Sri. Gadila Satyanarayana S/o. Ram Chandraiah | By the way of construction | Violated by the way of construction |


Place : Gandimaisamma-Dundigal Mandal
Date : -02-2025.

Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal.

To
Sri. Gadila Satyanarayana S/o. Ram Chandraiah
R/o. Bowrampet Village,
Gandimaisamma-Dundigal Mandal.

Copy to the Mandal Girdawar, Gandimaisamam-Dundigal Mandal to serve the Notice and return served copy.

బౌరంపేట్ సర్వే నెం.166 లావణి పట్టాభూమికి తహశీల్దార్ నోటీసు..



File No. B/169/2025 Dated:20-02-2025.

FORM-I

NOTICE UNDER THE RULE 3 OF THE ANDHRA PRADESH ASSIGNED LANDS [PROHIBITION OF TRANSFERS] RULES, 1977

To
Smt. Shakuntala Devi W/o. Satyanarayana
R/o. Bowrampet Village,
Gandimaisamma-Dundigal Mandal.

Whereas, you are found to have assigned lands specified in the schedule below:

And whereas, it has come to notice that you have transferred the said assigned land in contravention of the provisions of the Sub-Section [2] of Section 3 of the Andhra Pradesh Assigned Land [Prohibition of Transfers] Act, 1977;

And whereas, under section 4 of the Act, this land is liable to be resumed to Government for violation of provisions contained in the Section 3 of the Act;

You are hereby directed to show cause within [fifteen] 15 days of receipt of this notice as to why the assignment made to you should not be cancelled and the land be resumed to Government.

THE SCHEDULE


| Village | Sy. No. | Extent Ac-gts | Description of the land | Name of the transferee | Nature of transfer & date | Remarks |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| Bowrampet | 166/3 | 10-00 | Assigned Land | Sri. Janga Reddy Sri. Srinivas Reddy | By the way of construction | Violated by the way of construction |

Place : Gandimaisamma-Dundigal Mandal
Date : -02-2025.

Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal.

To
Smt. Shakuntala Devi W/o. Satyanarayana
R/o. Bowrampet Village,
Gandimaisamma-Dundigal Mandal.

బౌరంపేట్ 166/3 లావణి పట్టాభూమికి తహశీల్దార్ ఇచ్చిన మరో నోటీసు..



B/689/2025

DUNDIGAL MUNICIPALITY - MEDCHAL-MALKAJGIRI DISTRICT

Office of the Municipal Commissioner,
Dundigal Municipality,
Dundigal-Gandimaisamma Mandal,
Medchal-Malkajgiri District.

To,
The Tahsildar,
Dundigal-Gandimaisamma Mandal,
Medchal-Malkajgiri District,
HYDERABAD – 500 043.

Sir,

Lr No.93/DM/TPS/MMD/2025, dated 23-06-2025.

Sub: Dundigal Municipality – Town Planning Section – request you to mark the alignment of 40-0" road on ground position and give the sketch map with Geo Coordinates under Survey Nos. 156, 166/3, 166/1, 147, 146, 166/1 situated at Bowrampet Village, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District – Regarding.

<><><>

With reference to the subject cited it is to inform you that this office has requesting you to mark the alignment of 40-0" road on ground position and give the sketch map with Geo Coordinates under Survey Nos. 156, 166/3, 166/1, 147, 146, 166/1 situated at Bowrampet Village, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District.

As such, you are request you to mark the alignment of 40-0" road on ground position and give the sketch map with Geo Coordinates under Survey Nos. 156, 166/3, 166/1, 147, 146, 166/1 situated at Bowrampet Village, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District or not so as to take a decision over the issuance of said Survey Numbers.

మున్సిపల్ కమిషనర్ తహశీల్దార్‌కి సర్వేకి ఇచ్చిన లేఖ..

అధికారపార్టీకి చెందిన నాయకునితో చేతులు కలిపిన.. రెండు శాఖల అధికారులు, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు..? రూ.100 కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమికి ఎసరు పెట్టారు.. ఈ వ్యవహారంలో 60-70 ఏళ్ళనాటి భారీ వృక్షాలను సైతం నరికి, ప్రకృతి విధ్వంసానికి ఒడిగట్టారు.. ప్రభుత్వ భూమి కబ్జాలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, తమ అర్హతకు మించి, సహకరించినట్లు స్పష్టమవుతుంది.. బౌరంపేట్ సర్వే నెం.166, మరియు 166/3 లావణి పట్టాభూమి క్రయవిక్రయాలు, అక్రమ నిర్మాణానికి పాల్పడ్డారని అభియోగంతో..! 2025 ఫిబ్రవరి 20న గడిల సత్యనారాయణకు, శకుంతలా దేవికి..! దుండిగల్ తహశీల్దార్ మతీన్ నోటీసులు జారీచేసిన విషయాన్ని మరిచారో ఏమో..! మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ నాయక్ ఆగమేఘాల మీద, ఏదో కొంప మునిగినట్టు, సర్వేకి ఇచ్చిన లేఖ ఇవ్వగానే..! అదే 166 ప్రభుత్వ భూమిని, హుటాహుటిన తహశీల్దార్ సర్వేచేసి కట్టబెట్టడానికి ప్రధాన కారణం..? అక్రమార్కులతో ఒడంబడికలా..? సీఎం పేషీనుండి సిఫార్సుల ఫోన్ కాల్స్ నిజమేనా..? గత ప్రభుత్వంలో అనధికారికంగా సహకరించిన అధికార యంత్రాంగం.. ఈ ప్రభుత్వంలో బహిరంగంగా అధికారికంగానే సిఫార్సులా..? ఒక వ్యక్తి కోసం వ్యవస్థనే తాకట్టు పెడతారా..? కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఏం మెస్సేజ్ ఇస్తుంది..? **మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 24:**

# ప్రభుత్వ భూములు..! పంచుకు తింటున్నారు..?

## సంపన్నుల కోసం.. సర్కారు భూమి ధారాదత్తం..

- ఇటు ఆర్డీవో విచారణ..! అటు అక్రమార్కుల రోడ్డు విస్తరణ..!
- సర్వే నెం.166/3 తన 5 ఎకరాల భూమి మీదుగా రోడ్డు వేస్తున్నారని కంప్లైంట్..
- చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కి బాధితుడి ఫిర్యాదు..
- బడా నిర్మాణ సంస్థలు ఎనిమిదేళ్ళుగా హెచ్ఎండిఏ అనుమతుల నిరీక్షణ..!
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో వెంచర్ నిర్వాహకుల పప్పులు ఉడకలేదట..
- కాంగ్రెస్ సర్కార్‌లో రంగంలోకి దిగి చక్రం తిప్పిన సీఎం సన్నిహితుడు..?

- బౌరంపేట్ సర్వే నెం.166 ప్రభుత్వ భూమిలో నిరాటంకంగా అక్రమ రోడ్డు నిర్మాణం..
- రైతుల దరఖాస్తు పేరుతో "స్కిట్ తయారు చేసి" కమిషనర్ నోటీసులు జారీ..
- అవగాహనా రాహిత్యంతో "కమిషనర్- తహశీల్దార్" ఉత్తర ప్రత్యుత్తరాలు..
- ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకుండా అధికారుల టక్కుటమారాలు..
- తనకేమి తెలియదంటూనే..! కమిషనర్ వెంకటేష్ నాయక్ ఎమ్మార్వోకి లేఖరాసిండు..
- ప్రభుత్వ భూమిలో ఎమ్మార్వో సర్వేచేసి రోడ్డుకు స్కెచ్ ప్లాన్ ఇచ్చిండు..!
- ఈ బహిరంగ బరితెగింపుపై వార్తా కథనాలకు స్పందించి కలెక్టర్ విచారణకు ఆదేశం..
- తహశీల్దార్ నివేదికపై చర్యలు ఉంటాయని మీడియాకు ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్ వివరణ..
- తప్పు చేసిందెవరు..? నివేదిక ఇవ్వాల్సింది ఎవరు..?విచారణ అధికారే చెప్పాలి..
- ప్రభుత్వ భూమిని కట్టబెట్టిన తహశీల్దార్‌నే నివేదిక కోరడం హాస్యాస్పదం కాదా..?



బౌరంపేట్‌లో నిరాటంకంగా అక్రమ రోడ్డు విస్తరణ పనులు..

-2లో

# ఎర్రబెల్లి..హెల్మెట్ లొల్లి



హైదరాబాద్ పెన్ పవర్: కేటీఆర్ జన్మదినం సందర్భంగా తెలంగాణ భవన్ లో భారీగా ఏర్పాట్లు చేశారు. పరిసరాల్లో భారీ కటౌట్లు ఏర్పాటయ్యాయి. ఉదయం నుంచే నేతలు బొకేలు పట్టుకొని బీఆర్ఎస్ ఆఫీసు వద్ద క్యూ కట్టారు. ఈ తరుణంలో ఆఫీసుకు వచ్చిన కేటీఆర్ కేక్ కట్ చేసి ఎవరినీ కలవకుండానే వెళ్లిపోవడంతో పలువురు నేతలు నారాజ్ అయ్యారు. ఆ లిస్టులో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

-3లో

# హైదరాబాద్ సిటీ శివార్లలో చిరుత కలకలం.. మంచిరేవులలో కొండపై చిరుత పులి !




**హైదరాబాద్ పెన్ పవర్:** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల EIPL రివర్ ఎడ్జ్ విల్లాస్ పక్కన కొండపై చిరుత కనపడింది. ఈ ఘటన కలకలం రేపింది. 51 విల్లాస్ యజమాని తన ఇంటిపై నుంచి సెల్ ఫోన్‌తో చిరుత పులిని ఫోటో తీశాడు. చిరుత సంచారంతో స్థానికులు బెంబేలెత్తిపోయారు. ఖరీదైన విల్లాలకు కేరాఫ్‌గా ఉన్న ప్రాంతాల్లో మంచిరేవుల ఒకటి.

-3లో


# ప్రభుత్వ భూములు..! పంచుకు తింటున్నారు..?

















ప్రభుత్వ భూమి అని తెలిసి రెవెన్యూ సర్వేనాటి ఫోటో..

**విచారణలో భాగంగా ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్ సర్వే నెం.166 ప్రభుత్వ భూమిని సందర్శించిన ఆయన, ప్రశ్నించిన మీడియాకు స్పష్టతలేని సమాధానం ఇవ్వడం, పలు అనుమానాలను రేకెత్తిస్తుంది..సర్వే నెం.166 లావణి పట్టాభూమిని ఎవరకి కేటాయించారు..? ఎవరికి ఎన్‌వోసి ఇచ్చారో పూర్తిగా అవగాహన లేదని స్పష్టమవుతుంది.. దుండిగల్ తహశీల్దార్ మతీన్, సర్వే నెం.166, 166/3, ఇద్దరికి నోటీసులు జారీచేసింది తెలిసిందే.. కానీ విచారణ అధికారి 166 సందర్శనలో..!కేవలం 19 గుంటలు మాత్రమే ప్రభుత్వ భూమిగా పేర్కొన్నారు.. మరి 166/3 ప్రభుత్వ భూమికి ఇప్పటికీ రెవెన్యూ ఎన్‌వోసి ఇవ్వలేదని తహశీల్దార్ జారీచేసిన నోటీసులతో స్పష్టమవుతుంది.. ఒకవేళ ఎన్‌వోసి ఉండి ఉంటే, నోటీసులు ఎలా ఇచ్చారు..? ఎన్‌వోసి లేకపోతే..! ఆర్డీవో విచారణలో భాగంగా రోడ్డును సందర్శించి, సర్వేచేసిన ఆయన, సర్వే నెం.166/3 భూమి ఆక్రమణను ఎందుకు ప్రస్తావించలేదు..? ఏదిఏమైనప్పటికీ అధికారుల వ్యవహార శైలిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.. ఈ విచారణ పారదర్శకతతో చర్యలు తీసుకుంటారని స్థానికులు ఆశిస్తున్నారు..**

- మొదటి పేజి తరువాయి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం బౌరంపేట్ సర్వే నెం.166/1, 166/3 ప్రభుత్వ భూమిలో రోడ్డు విస్తరణ పనులు నిరాటంకంగా కొనసాగుతున్నాయి.. కలెక్టర్ ఆదేశాలతో విచారణ ప్రారంభించినప్పటికీ..! రోడ్డు విస్తరణ పనులు నిలిపి వేయకుండా..! పనులు యధావిధిగా కొనసాగటం పలు అనుమానాలకు తావిస్తోంది.. మరోవైపు రోడ్డు విస్తరణలో ప్రభుత్వ భూమి ఆక్రమణపై, విచారణ అధికారి ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్, తహశీల్దార్‌ను నివేదిక కోరడం మరీ విడ్డూరం.. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు అధికారుల్లో తహశీల్దార్ ఒకరు, అలాంటప్పుడు, సరైన నివేదిక ఇస్తారా..? నోటీసులు జారీచేసి అక్రమార్కులతో కుమ్మక్కు కావడం తహశీల్దార్ మతీన్‌కి కొత్తేమి కాదు..! బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలోనూ,అక్రమ షెడ్డుకు నోటీసులు ఇచ్చిన అదేచోట, దుండిగల్ తహశీల్దార్‌కి రూ.60 లక్షల ప్రభుత్వ నిధుల సీసీరోడ్డు నిర్మాణానికి, సహకరించిన అనుభవం ఉంది.. అందుకే బౌరంపేట్ 166 లావణి పట్టాభూమిలో అక్రమార్కులకు రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలంటే..! సరైన అధికారి దుండిగల్ తహశీల్దార్‌ను ప్రత్యేకంగా ఎంచుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి..

## కమిషనర్‌కి బాధితుని ఫిర్యాదు.. ఆలస్యంగా వెలుగులోకి..

బౌరంపేట్ సర్వే నెం.166/3 లావణి పట్టాభూమి 10 ఎకరాల్లో తనకు 5 ఎకరాలు ఉందని..! మేడ్చల్ కోర్టు పరిధిలో ఈ కేసు కొనసాగుతుందని బాధితులు వెలుగులోకి వచ్చారు.. దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సంబంధం లేని వ్యక్తులను రైతులుగా పరిగణిస్తూ నోటీసులు జారీచేసి, భూమి యజమాని అయిన తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే..!తన భూమిని ఆక్రమించి అక్రమంగా రోడ్డు విస్తరణ పనులు చేపట్టడంపై శశికిరణ్ రెడ్డి అనే బాధితుడు ఈనెల 14న పూర్తి ఆధారాలతో దుండిగల్ కమిషనర్‌కి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.. అదేరోజు దుండిగల్ తహశీల్దార్‌కి, మరియు దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.. ఫిర్యాదు చేసి 10 రోజులు గడిచినా దుండిగల్ తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడమే గాక.. రోడ్డు పనులు యధావిధిగా కొనసాగుతున్నాయని శశికిరణ్ రెడ్డి ఆరోపించారు.. త్వరలో ఓ కీలక నిర్ణయంతో మీడియా సమావేశం నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు..

## రోడ్డు విస్తరణ పూర్తయ్యే లోపు.. విచారణ ముగిసేనా..?

బౌరంపేట్ 166 ప్రభుత్వ భూమిలో రోడ్డు విస్తరణ పనులు "రెవెన్యూ- మున్సిపల్" అధికారుల కనుసన్నల్లోనే జరుగుతున్నాయని అందరికీ తెలిసిందే.. అయినప్పటికీ అధికారుల తీరు ప్రశ్నించిన వారిని మభ్యపెట్టే విధంగా ఉన్నాయని సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి.. హెచ్ఎండిఏ నోట్‌ఫైల్ లేకుండా దుండిగల్ మున్సిపల్ కమిషనర్ అత్యుత్సాహంతో తహశీల్దార్‌కి లేఖ..! రెవెన్యూ ఎన్‌వోసి లేకుండా దుండిగల్ తహశీల్దార్, సొంత నిర్ణయాలతో వ్యవహరించి సర్వేచేసి ప్రభుత్వ భూమిని రోడ్డు విస్తరణకు అప్పగింత.. జిల్లా కలెక్టర్‌కి విషయం తెలిసి, ఆర్డీవోను విచారణకు ఆదేశించారు.. అయితే రోడ్డు పనులు మాత్రం నిలిపి చేయకపోవడంతో, రోడ్డు పూర్తయ్యే లోపు విచారణ ముగిసేనా అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..



అడిషనల్ కలెక్టర్ ఆదేశాలతో తహశీల్దార్ మతీన్ చర్యలు రోడ్డు కూల్చివేత నాటి ఫోటో..

## ఎర్రబెల్లి..హెల్మెట్ లొల్లి

- మొదటి పేజి తరువాయి

కూడా ఉండటం గమనార్హం.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కీలక నేతగా ఉన్న మాజీ మంత్రి దయాకర్ రావు కేటీఆర్ జన్మదినం సందర్భంగా హెల్మెట్లు పంచాలనుకున్నారు. ఇందుకోసం గులాబీ రంగుతో కూడిన హెల్మెట్లను ప్రత్యేకంగా తయారు చేయించారు. వాటికి ముందు వైపు కేటీఆర్, వెనుక వైపు కేసీఆర్ స్టిక్కర్లు అతికించారు. పార్టీ కార్యకర్తలకు గిఫ్ట్ ఏ స్మైల్ కింద ఇవ్వాలని భావించిన ఆయన ఏకంగా మూడు వేల హెల్మెట్లను తెలంగాణ భవన్ కు ప్రత్యేక వాహనంలో తీసుకొచ్చారు.

అయితే తెలంగాణ భవన్ కు వచ్చిన కేటీఆర్ నేరుగా లోనికి వెళ్లి.. కేక్ కట్ చేశారు. ఆ తర్వాత ప్రత్యేకంగా నాయకులను, అభిమానులను కలువలేదు. ఎర్రబెల్లి తెచ్చిన హెల్మెట్ల వంక కూడా చూడకుండా వెళ్లిపోవడంతో దయాకర్ రావు నారాజ్ అయ్యారు

## హైదరాబాద్ సిటీ శివార్లలో చిరుత కలకలం.. మంచిరేవులలో కొండపై చిరుత పులి !

- మొదటి పేజి తరువాయి

గండిపేట్, కిస్మత్ పురా, మోకీలా, తెల్లాపూర్, మంచిరేవుల, కోకాపేట్, నెక్నాంపూర్, ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ సమీప ప్రాంతాల్లో ఖరీదైన విల్లాలు కొనేందుకు నగరంలోని ధనవంతులు ఆసక్తి చూపుతున్నారు. సిటీలో రణగొణ ధ్వనులకు దూరంగా.. ప్రశాంతంగా ఉంటుందని మంచిరేవుల ఏరియాలో విల్లాలు కొనుక్కుని ఉంటుంటే.. చిరుత పులి సంచారం స్థానికులలో భయాందోళన రేకెత్తించింది.నార్సింగి మున్సిపాలిటీ మంచిరేవుల విలేజ్ వ్యాస్ నగర్ క్యాంపస్‌లో కూడా చిరుత జాడను ఎట్టకేలకు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. అధికారులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలకు చిరుత జాడ చిక్కింది. గత కొన్ని రోజులుగా చిరుత ఉన్నట్లు వస్తున్న వార్తల్లో నిజం ఉందని అధికారులు ధృవీకరించారు. ఒక వ్యక్తి ఈ ప్రాంతంలో చిరుతను చూసినట్లు తెలపడంతో అధికారులు ఈ ప్రాంతంలో రెండు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి చిరుత జాడ కోసం వేచి చూశారు.

ఎట్టకేలకు గురువారం ఉదయం 7.40 గంటల ప్రాంతంలో అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలకు చిరుత జాడ చిక్కింది. రోడ్డు దాటుతూ చిరుత వెళ్లిన ఆనవాళ్లను గుర్తించారు. దీంతో వెంటనే అధికారులు అప్రమత్తమైయ్యారు. నాలుగు బోన్లు ఏర్పాటు చేయడంతో పాటు మరో ఏడు సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేశారు. చిరుతను పట్టుకునేందుకు బోనుల్లో మేక పిల్లలను ఎరగా పెట్టారు.హైదరాబాద్ శివార్లలోకి వన్య ప్రాణులు ప్రవేశించడం ఇదే మొదటిసారి కాదు. కీసర, గండిపేట, శామీర్ పేట, రాజేంద్ర నగర్ ప్రాంతాలలో చిరుతపులి కనిపించిన ఘటనలు గతంలో కూడా ఉన్నాయి. 2023లో హైదరాబాద్ శివార్లలోని రాజేంద్రనగర్‌లో ఒక చిరుతపులి స్కూల్ దగ్గర తిరుగుతూ ఉంటే.. అటవీ శాఖ అధికారులు చాకచక్యంగా ఆ చిరుత పులిని బంధించారు.

## నేరాల అదుపుకు నిఘా నేత్రాలు దోహదం: రాజ్ కుమార్ రెడ్డి

### మరికల్ సరస్వతీదేవి దేవాలయం వద్ద సీసీ కెమెరాను ఏర్పాటు చేయించిన భీష్మరాజ్ ఫౌండేషన్





**నారాయణపేట పెన్ పవర్ జూలై 24:** నేరాల అదుపుకు నిఘా నేత్రాలు ఎంతగానో దోహదపడుతాయని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇటీవల గుర్తుతెలియని దుండగులు దేవాలయంలోకి చొరబడి హుండిని అపహరించుకుపోయారని, దేవాలయం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో ఉన్న శ్రీ సరస్వతీదేవి దేవాలయ నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డిని కోరారు. అందుకు స్పందించిన రాజ్ కుమార్ రెడ్డి దేవాలయ ప్రాంగణంలో సీసీ కెమెరాను ఏర్పాటు చేయించి గురువారం వాటిని దేవాలయ నిర్వాహకులు, ఫౌండేషన్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. అంతకు ముందు దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నేరాలను అరికట్టడానికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతిఒక్క వ్యాపారులు, దేవాలయాలు, విద్యాసంస్థల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నట్లయితే దొంగతనాలను నివారించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అంతకుముందు దేవాలయ నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు కొండారెడ్డి, ప్రధాన కార్యదర్శి దుబాయ్ రాములు, కమిటీ సభ్యులు ఆశప్ప, అర్చకులు శివప్రసాద్, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, హన్మంతు ముదిరాజ్, ఎం.సంతోష్, శ్రీనివాస్, అశోక్, చామకూర నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్‌లో కేటీఆర్ పుట్టినరోజు వేడుక.. ముద్దు పెట్టేందుకు ప్రయత్నించిన యువతి!

- తెలంగాణ భవన్‌లో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న కేటీఆర్
- తరలి వచ్చిన అభిమానులు, కార్యకర్తలు
- కేటీఆర్‌తో మాట్లాడి, సెల్ఫీ దిగిన ఓ యువతి
- ముద్దు పెట్టేందుకు ముందుకు రాగా వారించిన కేటీఆర్



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అభిమానులకు కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు.

కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపేందుకు తెలంగాణ భవన్‌కు వచ్చిన అభిమానులు, కార్యకర్తలు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్రమంలో ఒక మహిళా అభిమాని ఆయనతో ముచ్చటించి, సెల్ఫీ దిగింది. అనంతరం ముద్దు పెట్టడానికి ప్రయత్నించగా, కేటీఆర్ సున్నితంగా వెనక్కి తగ్గి ఆమెను వారించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది.

## విద్యతోనే సోషల్ డెవలప్?మెంట్..ఇంగ్లీషు ఇప్పుడు చాలా అవసరం: రాహుల్ గాంధీ

**హైదరాబాద్ పెన్ పవర్:**సమాజాన్ని వేగంగా డెవలప్ చేసే శక్తి ఒక్క విద్యకే ఉందన్నారు రాహుల్ గాంధీ. దేశానికి ఇంగ్లీషు విద్య ఇప్పుడుచాలా అవసరం.. దళిత, ఆదివాసీ పిల్లలు ఇంగ్లీషులో చదవాల్సిన టైం వచ్చిందన్నారు. ఇంగ్లీషు తోపాటు ప్రాంతీయ భాషలు కూడా ముఖ్యమే అన్నారు రాహుల్ గాంధీ. బీజేపీ నేతలు ఇంగ్లీషు వద్దంటున్నారు.. వారి పిల్లలు ఏం మీడియంలో చదువుతున్నారో నిలదీయాలన్నారు రాహుల్ గాంధీ. వెనకబడిన వర్గాల పిల్లలు ఇంగ్లీషు చదవకూడదా అని ప్రశ్నించారు రాహుల్ గాంధీ. తెలంగాణలో కులగణన చాలా స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు. దేశంలో సామాజిక న్యాయానికి ఇదో మైలురాయి అని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభినందించారు రాహుల్ గాంధీ. దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాల్సిన అవసరం ఉంది.. కుల గణన నిర్వహణకు ఓ మార్గదర్శకం అన్నారు. కులగణన సక్సెస్ లో నిపుణుల కమిటీ పాత్ర అద్భుతం అన్నారాయన. సరైన డేటా మన చేతిలో ఉంటే ఏదైనా చేయగలం.. ఇప్పుడు తెలంగాణ చేతిలో సంపూర్ణమైన డేటా ఉంది..తెలంగాణ అభివృద్ధికి ఇది ఎంతో తోడ్పడుతుందన్నారు రాహుల్. కులగణన నిర్వహించడం బీజేపీ సర్కర్ ఇష్టపడదు.. దేశ ముఖచిత్రాన్ని ప్రదర్శించేందుకు బీజేపీ ఇష్టపడదన్నారు రాహుల్ గాంధీ.

## తిరుమల వెంకన్నకు.. హైదరాబాద్‌లోని 3 కోట్ల ఇల్లు.. 66 లక్షల డబ్బు విరాళమిచ్చిన భక్తుడు !




హైదరాబాద్ పెన్ పవర్: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిపై హైదరాబాద్?కు చెందిన మాజీ ఐఆర్ఎస్ అధికారి తన అపారమైన భక్తిని చాటుకున్నారు. మరణానంతరం టీటీడీకి రూ.3 కోట్ల విలువైన నివాస గృహం, 66 లక్షల రూపాయల విరాళం టీటీడీకి చెందుతుందని వీలునామా రాశారు. ఈ వీలునామా రాసిన.. హైదరాబాద్?కు చెందిన మాజీ ఐఆర్ఎస్ అధికారి వై.వి.ఎస్.ఎస్. భాస్కర్ రావు చనిపోవడంతో వీలునామా ప్రకారం రూ.3 కోట్ల విలువైన నివాస గృహంతో పాటు తన బ్యాంకు ఖాతాల్లో దాచుకున్న రూ.66 లక్షల విరాళం టీటీడీకి అందింది. హైదరాబాద్ వనస్థలిపురం ప్రాంతంలో ఉన్న "ఆనంద నిలయం" అనే 3,500 చదరపు అడుగులు గల భవనాన్ని, ఆధ్యాత్మిక కార్యకలాపాల కోసం ఉపయోగించాలన్న ఉద్దేశంతో ఆయన టీటీడీకి విరాళంగా ఇస్తున్నప్పుడు వీలునామాలో పేర్కొన్నారు. తను బ్యాంకులో దాచుకున్న సొమ్మును.. టీటీడీ ఆధ్వర్యంలో నిత్యాన్నదాన సేవలు అందిస్తున్న శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు 36 లక్షల రూపాయలు, శ్రీ వేంకటేశ్వర సర్వ శ్రేయస్ ట్రస్ట్?కు రూ.6 లక్షలు, శ్రీ వేంకటేశ్వర వేద పరిరక్షణ ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీవేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీవాణి ట్రస్టుకు రూ.6 లక్షలు విరాళంగా అందివ్వాలని సంకల్పించారు. తన జీవితాంతం శ్రీవేంకటేశ్వరస్వామి సేవలో అంకితమై ఉండాలని ఆకాంక్షించిన భాస్కర్ రావు అంతిమ కోరిక మేరకు ఆయన మరణానంతరం ట్రస్టీలు ఎం.దేవరాజ్ రెడ్డి, వి.సత్యనారాయణ, బి.లోకనాథ్?లు వీలునామా ప్రకారం టీటీడీకి చెందాల్సిన ఆస్తి పత్రాలు, చెక్కులను గురువారం ఉదయం శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సీ.హెచ్. వెంకయ్య చౌదరికి అందజేశారు. భాస్కర్ రావు ట్రస్టీలను అదనపు ఈవో సత్కరించారు.

## ఓపెన్ కాకముందే ఐపీవో దూకుడు.. గ్రేమార్కెట్లో షేరుకు రూ.176 లాభం.. బెట్ వేస్తున్నారా..?

హైదరాబాద్ పెన్ పవర్: మార్కెట్ల ఒడిదొడుకులతో ఇన్వెస్టర్లు సేఫ్ లాభాల కోసం ఐపీవోలను మార్గంగా ఎంచుకుంటున్నారు. దీంతో చాలా కాలం తర్వాత తిరిగి ఐపీవోలపై పెట్టుబడిదారులు క్రేజీ బెట్టింగ్స్ వేస్తున్నారు. చాలా ఐపీవోలు ఓపెన్ అయిన గంటల్లోనే ఫుల్ సబ్‌స్క్రిప్షన్ పొందటం దీనిని రుజువు చేస్తోంది. ఇప్పుడు మనం మాట్లాడుకోబోతున్నది ఆదిత్య ఇన్ఫోటెక్ కంపెనీ ఐపీవో గురించి. రిటైల్ పెట్టుబడిదారుల కోసం ఐపీవో జూలై 29న తెరచుకోనుంది. జూలై 31 వరకు అందుబాటులో ఉండే ఈ ఐపీవోపై అంచనాలు గ్రేమార్కెట్ పెంచేస్తోంది. కంపెనీ తన ఇష్యూ ప్రైస్ బ్యాండ్ ధరను షేరుకు రూ.640 నుంచి రూ.675గా నిర్ణయించింది. దేశీయ మార్కెట్ల నుంచి రూ.వెయ్యి 300 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్న ఐపీవోలో రూ.500 కోట్లకు కొత్త షేర్ల ఇష్యూ ఉండగా.. మిగిలిన మొత్తాన్ని ఆఫర్ ఫర్ సేల్ రూపంలో విక్రయానికి ఉంచింది కంపెనీ. ఐపీవో నుంచి వచ్చే మొత్తంలో రూ.375 కోట్లను కంపెనీ తన రుణ చెల్లింపులను వినియోగించాలని నిర్ణయించింది. ఇన్వెస్టర్ గెయిన్ డేటా ప్రకారం ఆగస్టు 5న లిస్టింగ్ కోసం వస్తున్న ఐపీవో ప్రస్తుతం గ్రేమార్కెట్లో మంచి స్పందనను చూస్తోంది. ఒక్కో షేరుపై రూ.176 ప్రీమియం పలుకుతోందని వెల్లడైంది. లిస్టింగ్ తేదీ వరకు ఇది ఇలాగే కొనసాగితే ఒక్కో షేరు రూ.851 రేటు వద్ద 26 శాతం లాభంతో లిస్ట్ అవ్వొచ్చని అంచనాలు ఉన్నాయి.

# బొగత జలపాతం చూసేందుకు వెళ్లే.. ప్లాన్‌లో ఉంటే క్యాన్సిల్ చేసుకోండి.. ఎందుకంటే..



హైదరాబాద్ పెన్ పవర్: ములుగు జిల్లాను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. దీంతో.. బొగత జలపాతం కనువిందు చేస్తోంది. అయితే.. బొగత జలపాతం ఉన్న ములుగు అటవీ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో ఇలాంటి సమయంలో జలపాత సందర్శన సురక్షితం కాదని అటవీ శాఖ అధికారులు ప్రజలను హెచ్చరించారు. బొగత జలపాతం దగ్గరకు రావొద్దని సూచించారు. జులై 26 వరకూ బొగత జలపాత సందర్శనపై తాత్కాలిక నిషేధం విధించారు. బొగత జలపాతం సందర్శనపై తాత్కాలిక నిషేధం విధించిన అటవీ శాఖ అధికారులు ముత్యాలధార, కొంగల, మామిడిలొద్ది, కృష్ణపురంలో ఉన్న జలపాతాల సందర్శనపై శాశ్వత నిషేధం విధించడం గమనార్హం.

బొగత జలపాతం వరంగల్ నుంచి 140 కిలోమీటర్ల దూరంలో ఉంది. వాజేడు మండల పరిధిలో ములుగు పట్టణానికి 90 కిలోమీటర్ల దూరంలో బొగత జలపాతం ఉంది. అయితే.. కాస్త వర్షాలు తగ్గాక జలపాతం అందాలను చూసేందుకు వెళ్లడం బెటర్. ములుగు, జయశంకర్? భూపాలపల్లి జిల్లాలను వాతావరణ శాఖ ఇంకా హై అలర్ట్?లోనే పెట్టింది. ఆ రెండు జిల్లాల్లో గురువారం కూడా అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఎక్కువగా ఉందని హెచ్చరించింది. ఆ రెండు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అయితే, పరిస్థితులను బట్టి అది రెడ్ అలర్ట్? కిందకూ మారే అవకాశాలూ లేకపోలేదని నిపుణులు చెబుతున్నారు.

మంగళవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షంతో ములుగు జిల్లా అతలాకుతలమైంది. బుధవారం ఉదయం 8.30 వరకే ములుగు జిల్లా వెంకటాపురంలో 25.5 సెంటీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైంది. అదే జిల్లా ఏటూరు నాగారంలో 18.5, మంగపేటలో 15.9, ఆలుబాకలో 14.9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఆ జిల్లాలోని దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిశాయి. బుధవారం ఉదయం నుంచి కూడా అత్యంత భారీ వర్షాలు కురిశాయి.

బుధవారం ఉదయం 8.30 నుంచి రాత్రి వరకు అక్కడ 21.5 సెంటీమీటర్ల వర్షపాతం రికార్డు అయింది. బుధవారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరులో 23.3 సెం.మీ వర్షపాతం నమోదైంది. ములుగు జిల్లా మంగపేటలో 12 సెం.మీ, కుమ్రంభీం ఆసిఫాబాద్? జిల్లా రవీంద్ర నగర్?లో 10.7, ములుగు జిల్లా ఏటూరు నాగారంలో 10.5, ఆసిఫాబాద్ జిల్లా కొటాలలో 10.2, ములుగు జిల్లా ఆలుబాకలో 10.1, కరీంనగర్?లో 9.3, గంగిపల్లిలో 7.5, భద్రాద్రి జిల్లా మణుగూరులో 7 సెంటీమీటర్ల చొప్పున వర్షం పడింది.

# దర్శన్ బెయిల్‌పై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు.. హైకోర్టు తీరుపై తీవ్ర అసంతృప్తి.. తీర్పు రిజర్వ్!



హైదరాబాద్ పెన్ పవర్: ప్రముఖ కన్నడ నటుడు దర్శన్ )కు సంబంధించిన రేణుకాస్వామి హత్యకేసులో దేశ సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. కర్ణాటక హైకోర్టు దర్శన్ కు మంజూరు చేసిన బెయిల్ ను రద్దు చేయాలని కోరుతూ కర్ణాటక ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపింది. ఈ సందర్భంగా హైకోర్టు తీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. బెయిల్ మంజూరు చేసిన విధానం ఆందోళనకరంగా ఉందని అభిప్రాయపడింది. హైకోర్టు తన విచక్షణాధికారాన్ని ఉపయోగించిన తీరుతో తమకు ఏమాత్రం నమ్మకం లేదని వెల్లడించింది.


### సుప్రీంకోర్టు వ్యాఖ్యలు – తీర్పు రిజర్వ్

రేణుకాస్వామి హత్యకేసులో కర్ణాటక హైకోర్టు 2024 డిసెంబర్ 13న దర్శన్ తో పాటు ఇతర నిందితులకు బెయిల్ మంజూరు చేసింది. ఈ బెయిల్‌ను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారిస్తోంది. జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం గురువారం ( జూలై 24న ) ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం తీర్పును రిజర్వ్ చేసింది. నిందితుల తరపు న్యాయవాదులు వారం రోజుల్లోగా తమ రాతపూర్వక వాదనలను సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

### రేణుకాస్వామి హత్య కేసు

రేణుకాస్వామి హత్య కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. నటుడు దర్శన్ తూగుదీప, నటి పవిత్రా గౌడతో సహా పలువురు ఈ కేసులో నిందితులుగా ఉన్నారు. రేణుకాస్వామి అనే 33 ఏళ్ల అభిమాని పవిత్రా గౌడకు అశ్లీల సందేశాలు పంపినట్లు ఆరోపణలున్నాయి. ఈ కారణంగా అతడిని కిడ్నాప్ చేసి, మూడు రోజుల పాటు చిత్రహింసలకు గురిచేసి హత్య చేసినట్లు దర్శన్, ఇతరులపై ఆరోపణలున్నాయి. రేణుకాస్వామి మృతదేహం కాలువలో లభ్యమైంది. కర్ణాటక ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు జనవరి 24న దర్శన్, పవిత్రా గౌడ, ఇతర నిందితులకు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో సాక్ష్యాలను, ప్రాథమిక విచారణలో వెల్లడైన అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా బెయిల్ మంజూరు చేయడంపై సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఈ హత్య కేసులో పక్కా ప్రణాళిక, కుట్ర దాగి ఉన్నాయని పోలీసులు ఆరోపిస్తున్నారు. హత్యకు ముందు రేణుకాస్వామిని చిత్రహింసలు పెట్టినట్లు వార్తలు వచ్చాయి. సుప్రీంకోర్టు ఈ కేసులో ఎటువంటి తీర్పు ఇవ్వనుందో చూడాలి

# సికింద్రాబాద్‌లో వర్షం.. బేగంపేట్, ప్యాట్నీ వైపు ట్రాఫిక్ ఎలా ఉందంటే..



**హైదరాబాద్ పెన్ పవర్:** జంట నగరాలను వాన ముసురు ఇప్పట్లో వదిలేలా కనిపించడం లేదు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో వర్షం మొదలైంది. ఈ రోజు(గురువారం) ఉదయం నుంచి ముసురు పట్టి చినుకులు పడుతున్నాయి. అయితే.. సాయంత్రానికి వర్షం పెరిగింది. ఇప్పుడు ఓ మాదిరిగా పడుతుంది. ప్యాట్నీ, ప్యారడైజ్, రాణిగంజ్, రసూల్?పుర, మోండా మార్కెట్, బన్సీలాల్ పేట్, సీతాఫల్ మండీతో పాటు తదితర ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురుస్తుండటం గమనార్హం. దీంతో.. వెహికల్ మూమెంట్ స్లో అయింది. వర్షం పెరిగితే ట్రాఫిక్ జామ్ ఇబ్బంది తప్పేలా లేదు. హైటెక్ సిటీ, కొండాపూర్, కూకట్ పల్లి, లింగం పల్లి, బాలా నగర్, చింతల్, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్ నగర్, బంజారా హిల్స్, జూబ్లీ హిల్స్, పంజాగుట్ట, అమీర్ పేట, ఖైరతాబాద్, లక్డీకపూల్, నాంపల్లి ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు పడుతున్నాయి. ఇదిలా ఉండగా.. సిటీలో వర్షం కారణంగా కొన్నిచోట్ల రోడ్లు కాలువలను తలపించాయి. గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ అయి వాహనదారులు ఇబ్బందిపడ్డారు. దీంతో.. ఈ సమస్యపై %+ఎవీజ%, హైడ్రా దృష్టి సారించాయి. నగరంలో వర్షం పడిందంటే చాలు బైక్?పైనో.. కారుతోనో రోడ్డెక్కాలంటే సిటీ పబ్లిక్ వణికిపోతున్న పరిస్థితి ఉంది. రోడ్లపై నిలిచే నీటితో గంటలకు గంటలు రోడ్లపై ట్రాఫిక్? జామ్స్? కావడమే దీనికి కారణం. గత శుక్రవారం స్కూల్స్, ఆఫీసులు వదిలే సమయంలో వాన దంచి కొట్టడంతో ఎక్కడికక్కడ నీళ్లు నిలిచి రోడ్లు బ్లాక్ ?అయిపోయాయి. దీంతో ఈ సమస్యపై హైడ్రా, బల్దియా కమిషనర్లతో పాటు ట్రాఫిక్? ఉన్నతాధికారులు దృష్టి పెట్టారు. చిన్నపాటి వాన పడిన కూడా కొన్ని ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అవుతుండడంతో మళ్లీ రిపీట్?కాకుండా యాక్షన్?ప్లాన్?చేపట్టారు.

హైదరాబాద్ నగరంలో సెంటిమీటర్ కు మించి వాన పడితే రోడ్లపై నీరు చేరుతోంది. దీంతో మెయిన్?రోడ్లపై ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. వర్షం పడిందంటే చాలు.. మియాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, కొత్తగూడ చౌరస్తా రాల్వే అండర్ బ్రిడ్జి(ఆర్ యూ బీ) తో పాటు గచ్చిబౌలిలోని ఇంద్రానగర్? గమన్ దవాఖాన వద్ద, ఆరాంఘర్ ఆర్?యూబీ తదితర ప్రాంతాల్లో వరద చేరి గంటల తరబడి ట్రాఫిక్ జామ్ ?అవుతోంది. షేక్ పేట్, మాసబ్ ట్యాంక్, తెలుగుతల్లి , మూసాపేట్, గచ్చిబౌలి, లంగర్ హౌస్ ఫ్లై ఓవర్లతో పాటు ప్యాట్నీ నుంచి పంజాగుట్ట వరకు ఫ్లై ఓవర్లపై వెహికిల్ మూవ్ మెంట్ స్లో అవుతున్న పరిస్థితి ఉంది.

# యూకేతో ఇండియా ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్.. ఏఏ రంగాలకు లాభమంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** మోదీ పర్యటనలో భాగంగా యూకేతో భారత్ చారిత్రాత్మకమైన ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కుదిరింది. దాదాపు మూడేళ్ల చర్చల తర్వాత ప్రస్తుత వాణిజ్య ఒప్పందం ఫైనల్ అయ్యింది. దీనికి భారత చట్టసభలతో పాటు బ్రిటన్ పార్లమెంటులో ఆమోదం తర్వాత అమలులోకి రానున్నాయి.

**భారత్ అందిస్తున్న తగ్గింపులు.**

భారతదేశం యూకే నుంచి దిగుమతి చేసుకునే స్కాచ్ విస్కీపై ఉన్న 150 శాతం సుంకాన్ని 75 శాతానికి తగ్గించనుంది. తర్వాతి 10 ఏళ్లలో ఈ పన్నును 40 శాతానికి తగ్గించాలని ఇరు దేశాలు అంగీకరించాయి

యూకేలో తయారైన వాహనాలపై ప్రస్తుతం ఉన్న 100 శాతానికి పైగా సుంకాన్ని కోటా విధానంలో 10 శాతానికి తగ్గింపు.

ఇక యూకే నుంచి వచ్చే కాస్మెటిక్స్, మెడికల్ పరికరాలు, చాక్లెట్లు, బిస్కెట్లు, సాల్మన్ చేపలపై పన్నులను తగ్గించనున్నట్లు ఇండియా ప్రకటించింది.

**యూకే అందిస్తున్న తగ్గింపులు..**

డీల్‌లో భాగంగా యూకే భారతదేశం నుంచి తమ దేశంలోకి ఎగుమతయ్యే 99 శాతం వస్తువులను ఎలాంటి సుంకాలు లేకుండా అనుమతించాలని నిర్ణయించింది.

ఇండియాలో లాభపడే రంగాలు కంపెనీలు ఇవే..

టెక్స్‌టైల్ అండ్ అపెరల్– వెల్‌స్పన్, అరవింద్

ఫుట్ వేర్– బాటా ఇండియా, రిలాక్సో

ఆటో కాంపొనెంట్స్ అండ్ ఈవీ– టాటా మోటార్స్, మహీంద్రా ఎలక్ట్రిక్

ఇంజనీరింగ్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్– భారత్ ఫోర్జ్

రత్నాలు, జ్యువెలరీ, స్పోర్ట్స్ పరికరాలు, ఫర్నిచర్, కెమికల్స్, మెషినరీ


భారతీయ ఎలక్ట్రిక్ అండ్ హైబ్రిడ్ వాహన తయారీదారులు కూడా కొత్త కోటా ఆధారిత విధానం కింద ప్రాధాన్యతలు పొందుతారు.

కొత్త ట్రేడ్ అగ్రిమెంట్ కింద భారతీయ యోగా ట్రైనర్లు, చెఫ్స్, మ్యూజిషియన్స్ తక్కువ కాలానికి యూకే వెళ్లేందుకు అనుమతించబడతారు.

యూకేలో ఉన్న భారతీయ నిపుణులు మూడేళ్ల పాటు సామాజిక భద్రతకు ఎలాంటి మొత్తం చెల్లించక్కర్లేదు.

యూకేకు చెందిన సంస్థలు ఇకపై భారతదేశంలోని నాన్ సెన్సిటివ్ ఫెడరల్ ప్రొక్యూర్మెంట్ టెండర్లకు 2 బిలియన్ రూపాయల బిడ్లలో పాల్గొనవచ్చు.

## గచ్చిబౌలి హాస్టల్‌లో విషాదం.. సాఫ్ట్‌వేర్ జాబ్ చేస్తున్న.. ఖమ్మం జిల్లా యువతి పాపం ఇలా చేసిందేంటో..!



**హైదరాబాద్ పెన్ పవర్:** స్నేహితురాళ్లతో కలిసి గచ్చిబౌలిలోని ప్రైవేట్ హాస్టల్?లో ఉంటున్న ఖమ్మంకు చెందిన యామిని అనే 27 ఏళ్ల యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన విషాదం నింపింది. గచ్చిబౌలిలోని ఓ ఐటీ కంపెనీలో సాఫ్ట్?వేర్ ఉద్యోగినిగా పని చేస్తున్న చింతల యామిని రూమ్?లో ఎవరు లేని సమయంలో కిటికీ గ్రిల్?కు చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఆఫీస్?కి వెళ్ళిన ఆమె స్నేహితులు సాయంత్రం గదికి వచ్చి చూడగా కిటికీ గ్రిల్?కు ఉరివేసుకొని ఉన్న స్థితిలో యామిని కనిపించడంతో ఆమె ఫ్రెండ్స్ షాకయ్యారు. యామిని స్నేహితులు, హాస్టల్ నిర్వాహకులు గచ్చిబౌలి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. సాఫ్ట్?వేర్ ఉద్యోగిని యామిని ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది. గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఉద్యోగంలో పని ఒత్తిడి కారణంగా ఆమె ఇలాంటి నిర్ణయం తీసుకుందో లేక వ్యక్తిగత సమస్యలేమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసుల దర్యాప్తు మొదలైంది. అయితే.. యామిని సొంతూరు వెళ్లేందుకు మంగళవారం ఉదయం కాచిగూడ రైల్వే స్టేషన్?కు వెళ్లినట్లు తెలిసింది. ఖమ్మం పట్టణం గాంధీనగర్?కు చెందిన చింతల యామిని(27) గచ్చిబౌలి ఇందిరానగర్?లోని ఓ పీజీ హాస్టల్?లో ఉంటూ ఐటీ జాబ్ చేస్తోంది. ఊరెళ్లేందుకు కాచిగూడ స్టేషన్?కు వెళ్లిన ఆమెకు వాంతులు అవ్వడంతో తిరిగి హాస్టల్?కు వెళ్లింది. చున్నీతో గ్రిల్?కు ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకుంది. పోలీసులు ఆమె కాల్? డేటాను పరిశీలిస్తున్నారు. కాల్ డేటాతో ఈ ఆత్మహత్యకు కారణం ఏంటనే విషయంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## కేవలం 7వేల అడుగుల నడక..డిప్రెషన్ దూరం, క్యాన్సర్ రిస్క్ తగ్గిస్తాయి!



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆరోగ్యానికి ఎంత ముఖ్యమో మనందరికి తెలుసు.. ప్రతి రోజు నడక అనేక రోగాలను దూరం చేస్తుందని డాక్టర్లు చెబుతుంటారు. అయితే చాలామందికి రోజు ఎంత సమయం వాకింగ్ చేయాలి.. లేదా ఎన్ని కిలోమీటర్ల నడవాలి.. ఎన్ని వేల అడుగులు నడవాలి.. వంటి విషయాలపై అనేక సందేహాలున్నాయి. ఈ సందేహాలకు సమాధానంగా ఇటీవల అధ్యయనాలు కొన్ని వాకింగ్ మెజర్మెంట్స్ ను సూచిస్తున్నాయి. అంతేకాదు లిమిట్ వాకింగ్ తో దీర్ఘకాలిక వ్యాధులు దరి చేరవని స్టడీస్ చెబుతున్నాయి. ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలను పొందేందుకు రోజుకు 10వేల అడుగులు వేయాల్సిన అవసరం లేదు...రోజుకు 7వేల అడుగులు వేయడం వల్ల క్యాన్సర్, నిరాశ ,అకాల మరణం వంటి ఇతర తీవ్రమైన ఆరోగ్య పరిస్థితుల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ఇటీవలి పరిశోధనలు సూచిస్తున్నాయి.ది లాన్సెట్ పబ్లిక్ హెల్త్ (జూలై 2025) జర్నల్ లో ప్రచురితమైన కొత్త అధ్యయనం ఈవిషయాన్ని వెల్లడించింది. లక్షా 60వేల మంది వయోజనుల నుంచి డేటాను సేకరించి విశ్లేషించి అధ్యయనం చేశారు. ఈ అధ్యయనంలో రోజుకు సుమారు 7వేల అడుగులు వేయడం వల్ల అనేక తీవ్రమైన ఆరోగ్య ఫలితాల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించిందని కనుగొన్నారు.

రోజుకు దాదాపు 2వేల అడుగులు వేసే వ్యక్తులతో పోలిస్తే రోజుకు 7వేల అడుగులు గుండె సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని (25 శాతం), క్యాన్సర్ (6 శాతం), టైప్ 2 డయాబెటిస్ (14 శాతం), డైమెన్షియా (38 శాతం), డిప్రెషన్(22 శాతం), ఆకస్మాత్తుగా పడిపోవడం (28 శాతం) తగ్గించడంలో సాయడుతున్నాయని అకాల మరణాలను దాదాపు 50 శాతం తగ్గించినట్టు తేలింది. 7వేల అడుగుల రోజువారీ నడక..క్యాన్సర్, నిరాశ,అకాల మరణంతో పాటు ఇతర దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించేందుకు ఎఫెక్టివ్, ప్రూవ్ చేయబడిన వ్యూహం. స్థిరమైన, మితమైన శారీరక శ్రమ మీ మొత్తం ఆరోగ్య శ్రేయస్సుపై లోతైన ,సానుకూల ప్రభావాన్ని చూపుతుందని చెప్పడానికి ఇదొక ప్రూఫ్.

## తెలంగాణ కులగణన సక్సెస్.. ఈ సర్వే దేశానికే ఆదర్శం: మల్లికార్జున ఖర్గే

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కులగణన సర్వే సక్సెస్ అయ్యిందని.. ఈ సర్వే దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. తెలంగాణలో నిర్వహించిన కుల గణన సర్వేపై సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఢిల్లీలోని ఇందిరా భవన్?లో దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు

గురువారం (జూలై 24) పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ఎంపీలు, తదితర ముఖ్య నేతలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.. కుల గణన సర్వే ద్వారా తెలంగాణ ఎక్స్ రే తేలిందని.. ఇక ఎవరెంతో వారికంత దక్కాలని అన్నారు. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో ఎవరి వాటాలు వారికి దక్కాలని.. ఇందుకు దేశమంతా డేటా బేస్ సర్వే జరగాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏ వర్గానికి అన్యాయం జరగొద్దన్నదే కాంగ్రెస్ విధానమని స్పష్టం చేశారు. తెలంగాణ సామాజిక న్యాయం దిశగా వెళ్తోందన్నారు. బీసీల్లో ముస్లింలను చేర్చితే రిజర్వేషన్ 60 శాతం దాటిందని తెలిపారు. ఇంగ్లీష్ విద్య ఇప్పుడు దేశానికి చాలా అవసరమని.. ఆంగ్ల విద్యతో ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉంటాయన్నారు.

# వైసీపీకి రోజాతో లాభమా నష్టమా అంటే... పార్టీ నేతలే ఏమంటున్నారంటే?

**హైదరాబాద్ పెన్ పవర్:**వైసీపీకి మాజీ మంత్రి రోజా లాంటి వారు అస్సెట్ అవుతారనుకుంటే భారంగా మారుతున్నారు. బరువుగా పార్టీకి తయారవుతున్నారు. అరెస్ట్ లతో కాస్తో కూస్తో వైసీపీకి సానుభూతి లభిస్తుందని భావిస్తే, రోజా లాంటి వారితో ఉన్నదంతా తుడిచిపెట్టుకుపోతుంది. రోజా చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయంగానే కాదు.. సాధారణ జనానికి కూడా మంట తెప్పిస్తున్నాయి. రోజా లాంటి నేతల నోళ్లను కొన్నాళ్లపాటు అదుపులో పెట్టకపోతే జగన్ కు వచ్చే ఎన్నికల్లోనూ తీరని నష్టం జరుగుతుందన్న విశ్లేషణల్లో వాస్తవముంది. రోజా నోటికి ప్లాస్టర్ వేయాలని సొంత పార్టీ నేతలే కోరుతున్నారంటే ఆమె ఏ రేంజ్ లో మాట్లాడిందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా జగన్ ఇటువంటి నేతల విషయంలో సీరియస్ డెసిషన్ తీసుకోవాలంటున్నారు.

**తన వ్యాఖ్యలతో తానే...**

ఆర్కే రోజాపై నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టాల్సిందే. అయితే ఆ వ్యాఖ్యలతో వచ్చిన సానుభూతిని రోజా తన వ్యాఖ్యలతో తనకు తానే చెరిపేసుకున్నారు. పార్టీని కూడా డ్యామేజ్ చేశారు. నగరిలో నిర్వహించిన రీకాలింగ్ చంద్రబాబు కార్యక్రమంలో పాల్గొన్న రోజా రాష్ట్రంలో ఎమ్మెల్యేలుగా గాలిలో గెలిచిన గాలిగాళ్లే ఎక్కువైపోయారంటూ విమర్శలు చేశారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ వీకెండ్ నాయకులు అని ఫైర్ అయ్యారు. ఒక్కరు కూడా ప్రజల దగ్గరికి వెళ్లి




వాళ్ల కష్టం ఏంటో అడగరని రోజా అన్నారు. వైసీపీ అధికారంలోకి వస్తే టీడీపీ, జనసేన నేతలు అమెరికా పారిపోవాలని చెప్పారు. చంద్రబాబు డబ్బులు ఎక్కువగా ఇస్తున్నారని అందుకే పవన్ కళ్యాణ్‌కు పిచ్చి బాగా ముదిరిపోయిందంటూ ఆరోపించారు.

**రోజా హెచ్చరికలతో...**

రాష్ట్రంలో గాలిలో గెలిచిన గాలిగాళ్లు ఎక్కువైపోయ్యారు. ఇప్పుడే హైదరాబాద్‌కు పారిపోయే వాళ్లు.. రేపు జగనన్న ప్రభుత్వం వస్తే వీళ్లు హైదరాబాద్ కాదు.. అమెరికాకు పారిపోతారంటూ రోజా చేసిన వ్యాఖ్యలు పార్టీని ఖచ్చితంగా ఇబ్బది పెట్టేవే. ఆ రోజు మిమ్మల్ని కాపాడటానికి ఎవ్వరు ఉండరని, వీళ్లని నమ్మితే ఈరోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వాళ్లని మీరు టార్చర్ పెట్టినా.. కేసులు పెట్టించినా.. కొట్టినా.. దానికి 100 రెట్లు మీకు వడ్డీతో కూడా తిరిగి ఇచ్చేస్తామంటూ రోజా చేసిన హెచ్చరికలతో కాస్తో కూస్తో వైసీపీ నేతల వరస అరెస్ట్ లతో వచ్చిన సానుభూతి పోయిందని అంటున్నారు. రోజాకు ఆవేశం తప్ప ఆలోచన లేదని, సినీ రంగం నుంచి రావడంతో డైలాగులు ఆకట్టుకునేలా అనిపించినా అవి మాత్రం వచ్చే ఓట్లను రాకుండా చేస్తాయన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# మూడు రోజులు అతి భారీ వర్షాలు.. అప్రమత్తంగా ఉండాల్సిందే

**హైదరాబాద్ పెన్ పవర్:**బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ఈరోజు అల్పపీడనంగా మారే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని పేర్కొంది. బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడతాయని వాతావరణ శాఖ చెప్పింది. గంటకు సముద్ర తీర ప్రాంతంలో అరవై కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని కూడా సూచించింది. ఇప్పటికే సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులు తిరిగి రావాలని కోరింది. సముద్రపు అలలు ఎగిసిపడే అవకాశముందని కూడా వాతావరణ శాఖ హెచ్చరించింది.

**మరో మూడు రోజులు...**

తెలంగాణలో మరో మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. ఇప్పటికే కొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ కూడా




జారీ చేసింది. నాలుగు జిల్లాలకు రెడ్ అలెర్ట్ ను కూడా జారీ చేసింది. మరికొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఈరోజు హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల్, నిజామాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతుందని తెలిపింది. ఖరీఫ్ సీజన్ లో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు రైతులకు లాభదాయకమేనని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు.

**వాగులు, నదులు దాటే సమయంలో...**

మరొకవైపు ఆంధ్రప్రదేశ్ లోనూ భారీ వర్షాలు కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది.బంగాళాఖాతంలో ఏర్పడిన తుపాను మరియు ద్రోణి కారణంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఎన్టీఆర్, ఏలూరు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కోనసీమ, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, నెల్లూరు, ప్రకాశం, పల్నాడు, బాపట్ల, గుంటూరులలో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని తెలిపింది. ఈ నెల 26వ తేదీ వరకూ అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. విస్తారంగా ఇప్పటికే కురుస్తున్న భారీ వర్షాలకు నదులు, వాగులు ఉప్పొంగుతున్నాయని ప్రజలు వాగులు దాటేటప్పుడు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ కోరింది.

# కటకటకాలుుంటాయన్న బెదురు లేదు... శిక్షపడుతుందన్న బెంగ లేదు.. వేసేయడమే




**హైదరాబాద్ పెన్ పవర్:**కటకటకాలు ఉంటాయన్న బెదురు లేదు. శిక్షపడుతుందన్న బెంగ లేదు. స్కెచ్ వేసి కట్టుకున్నోడిని లేపేయడమే పనిగా పెట్టుకున్నారు. వరస సంఘలను కలకలం రేపుతున్నాయి. భర్తను భార్య ప్రియుడితో చంపించింది. తర్వాత ఏమీ తెలియనట్లు నంగనాచిలా మొహం పెట్టింది. కానీ మూడేళ్ల కూతురు చెప్పిన విషయంతో అసలు విషయం గుట్టురట్టయింది. ఎవరు హత్య చేశారో పోలీసులకు తెలిసిపోయింది. చివరకు భార్య తన భర్తను ప్రియుడితో హత్య చేయించిందన్న విషయం బయటపడింది. తమిళనాడులోని వేలూరులో ఈ హత్య జరిగింది. రెండు రోజుల క్రితం భరత్ అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. తన భార్య, పిల్లలతో కలసి ద్విచక్రవాహనంపై వెళుతుండగా భరత్ ను ఒక వ్యక్తి హత్య చేశాడు. దీంతో భార్య నందినితో పాటు ప్రియుడు సంజయ్ ను కూడా అదుపులోకి తీసుకున్నారు.

**పెళ్లయి ఇద్దరు పిల్లలున్నా...**

వేలూరు జిల్లా ఒడుకత్తూరు వద్ద కుప్పం పాళ్యానికి చెందిన భరత్ వంట చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. చెన్నైలో ఒక హెూటల్ లో పనిచేస్తున్నాడు. ఐదేళ్ల క్రితం నందినితో వివాహమయింది. వారికి ఇద్దరు కుమార్తెలున్నారు. ప్రతి వారం చెన్నై నుంచి కుటుంబం వద్దకు వచ్చి భరత్ గడుపుతూ వెళుతుంటాడు. అయితే ఎప్పటి లాగానే ఈ నెల 21వ తేదీ ఇంటికి వచ్చిన భరత్ తన భార్య నందిని, చిన్న కుమార్తెను తీసుకుని బైక్ పై షాపింగ్ వెళ్లాడు. సరుకులు కొనుగోలు చేసి ఇంటికి తిరిగి వచ్చే సమయంలో రహదారిపై కొబ్బరిమట్టలు అడ్డంగా పడివేయడంతో వాటిని దాటించబోయి కిందపడ్డాడు.

**కాపు కాసి దాడి చేసి...**

అయితే అక్కడే కాపు కాసిన నందిని ప్రియుడు భరత్ కత్తితో భరత్ పై దాడి చేసి పారిపోయాడు. అక్కడికక్కడే భరత్ ప్రాణాలు కోల్పోయాడు. నందిని మాత్రం తనకేమీ తెలియనట్లు మొహం పెట్టి ఏడుపులు లంకించుకుంది. ఎవరో ఒకరు వచ్చి హత్య చేసి వెళ్లారంటూ బుకాయించింది. అయితే బైకు పై భరత్ తోనే ఉన్న మూడేళ్ల కుమార్తె మాత్రం సంజయ్ మామ తన తండ్రిని కొట్టాడని చెప్పడంతో ఎవరీ సంజయ్ అని ఆరా తీశారు. నందిని అదుపులోకి తీసుకుని విచారించగా ఇద్దరూ వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నారని వెల్లడయింది. భర్త తమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని తొలిగించుకునేందుకు ప్లాన్ వేసినట్లు నిర్ధారించారు.పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చి జైలుకు తరలించారు.

# దంచికొడుతున్న వర్షం.. హైదరాబాదీలు జాగ్రత్త




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో రాత్రంతా వర్షం కురుస్తూనే ఉంది. గత మూడు రోజుల నుంచి వర్షం కురుస్తుండటంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అనేక ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరింది. రాత్రి మొదలయిన వర్షం దాదాపు రెండు గంటల సేపు ఏకధాటిగా కురవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ప్రధానంగా నాలాలు పొంగి మురికి నీరు ఇళ్లలోకి ప్రవేశించడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం కూడా అదే వాతావరణం. మేఘావృతమైన వాతావరణం వీడలేదు. హైదరాబాద్ ను వర్షం ముంచెత్తిందనే చెప్పాలి. ఈరోజు ఉదయం నుంచి సన్నటి చినుకులతో ప్రారంభమయిన వర్షం రానున్న సమయంలో భారీగా కురిసే అవకాశముండటంతో అనేక మంది విద్యార్థులు పాఠశాలలకు కూడా డుమ్మా కొట్టారు.


**చలి చంపేస్తుందిగా...**

హైదరాబాద్ లో చలి వాతావరణం నెలకొంది. దుప్పటి నుంచి బయటకు రావడానికి జనం భయపడిపోతున్నారు. చలిగాలుల తీవ్రత కూడా ఎక్కువగా ఉంది. ఈరోజు గురువారం కావడంతో విధులకు వెళ్లాల్సిన ఉద్యోగులు కూడా ఇబ్బందుల పడే అవకాశముంది. రాత్రి కురిసిన భారీ వర్షంతో అనేక రహదారుల్లో నీరు నిలిచింది. ప్రధాన రహదారులన్నీ చెరువులను తలపిస్తున్నాయి. మ్యాన్ హెూల్స్ ఎక్కడైనా తెరిచి ఉంటాయేమోనని, జాగ్రత్తగా వెళ్లాలని వాహనదారులకు సూచిస్తున్నారు. రాత్రి కురిసిన వర్షానికి పలు చోట్ల విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. చీకట్లో, వర్షం భారీగా కురుస్తుండటంతో దాదాపు గంట సేపు ప్రజలు అవస్థలు పడాల్సి వచ్చింది.

**తెలంగాణ వ్యాప్తంగా...**

కేవలం హైదరాబాద్ మాత్రమే కాదు. తెలంగాణ అంతటా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వరంగల్ జిల్లాలో అయితే భారీ వర్షం కురిసి వరద ముంచెత్తింది. వెంకటాపురంలో రికార్డు స్థాయి వర్షపాతం నమోదయింది. మరో మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలుంటాయని వాతావరణ కేంద్రం తెలపడంతో ప్రజలు భయం గుప్పిట్లో ఉన్నారు. ప్రయాణాలు అత్యవసరమైతే తప్ప మానుకోవాలని కూడా సూచిస్తున్నారు. వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. కరీంనగర్ లోనూ భారీ వర్షం కురిసింది. వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మెదక్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లల పరిధిలో భారీ వర్షం పడిందని అధికారులు తెలిపారు. మూడు రోజుల పాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఒక్క పదవి.. పది పేర్లు.. చివరకు ఎవరి పేరు ఖరారవుతుందో?




**హైదరాబాద్ పెన్ పవర్:**జగదీప్ ధన్ ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉప రాష్ట్రపతి పదవిపై క్లారిటీ వచ్చినట్లుంది. బీజేపీకే ఈ పదవి దక్కే అవకాశముంది. ఉపరాష్ట్రపతి పదవి కోసం అనేక పేర్లు ప్రచారంలోకి వచ్చినా అవి ప్రచారానికే పరిమితమవుతాయని అంటున్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, కాంగ్రెస్ నేత శశిధరూర్ తో పాటు చివరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేరు కూడా వినిపించింది. దీంతో పాటు ప్రస్తుత రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ పేరు కూడా పరిశీలనలో ఉందని పెద్దయెత్తున ప్రచారం జరిగింది. హరివంశ్ నారాయణ్ సింగ్ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలవడంతో ఈ ప్రచారానికి మరింత ఊపు అందుకుంది.

**అనేక రకాలుగా...**


మరొకవైపు ప్రస్తుత లోక్ సభ స్పీకర్ ను ఓంబిర్లాను ఉప రాష్ట్రపతిగా నియమించి ఆయన స్థానంలో ఏపీకి చెందిన బీజేపీ ఎంపీ పురంద్రీశ్వరిని లోక్ సభ స్పీకర్ గా నియమిస్తారన్న ప్రచారం కూడా జరిగింది. కానీ అదంతా ఉత్తుత్తిదేనని అంటున్నారు. అటువంటి ప్రయోగాలు బీహార్ ఎన్నికల సమయంలో బీజేపీ నాయకత్వం చేయబోదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాజకీయ ప్రయోజనాలను దక్కే విధంగానే ఉప రాష్ట్రపతి ఎంపిక ఉంటుందని చెబుతున్నారు. అందులో అనేక పేర్లు వినిపించినా.. చివరకు అవన్నీ ఒట్టిదేనని తేలింది. పార్లమెంటు సభ్యులు ఎన్నుకోవాల్సిన పదవి కావడంతో ఆచితూచి నిర్ణయం తీసుకునే అవకాశముందని చెబుతున్నారు.

**మరో నేత పేరు...**

దీంతో ఉప రాష్ట్రపతి పదవికి ఎవరిని ఎంపిక చేస్తారన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రాజకీయ వర్గాలు పరిణామాలను ఉత్కంఠతో గమనిస్తున్నాయి. బీహార్ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో బీహార్ నేతలకే ఉప రాష్ట్రపతి పదవి ఇస్తారన్నది మాత్రం ఖాయమని బీజేపీ వర్గాల నుంచి వినిపిస్తున్న టాక్. అయితే మరొక ప్రచారం తాజాగా తెరపైకి వచ్చింది. ఉప రాష్ట్రపతి పదవిని బీహార్ కు చెందిన రామ్ నాథ్ ఠాకూర్ ను ఎంపిక చేయవచ్చన్న ప్రచారం కూడా మొదలయంది. రామ్ నాథ్ ఠాకూర్ కేంద్ర మంత్రి గా ఉన్నారు. ఆయన జేపీ నడ్డాను కలవడంతో ఈ ప్రచారానికి ఊపందుకుంది. అయితే ఇది కూడా ప్రచారమేనని కొందరు కొట్టిపారేస్తున్నారు.

# RSS చీఫ్ మోహన్ భగవత్ శాంతి ప్రేమికుడు..ముస్లిం మత పెద్దల ప్రశంసలు

**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్, ముస్లిం మేధావులతో సమావేశమయ్యారు. గురువారం (జూలై24) హర్యానా భవన్‌లో ఆల్ ఇండియా ఇమామ్ ఆర్గనైజేషన్ ఈ సమావేశాన్ని నిర్వహించింది.మోహన్ భగవత్ ముస్లిం మత పెద్దలతో జరిపిన సమావేశాలు, దాని పర్యవసానంగా వచ్చిన ప్రశంసలు చర్చనీయాంశంగా మారాయి.



మత సామరస్యం ,విశ్వాసాన్ని పెంపొందించే దిశగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (%=ూా%) చీఫ్ మోహన్ భగవత్ గురువారం న్యూఢిల్లీలోని హర్యానా భవన్‌లో 50 మందికి పైగా ప్రముఖ ముస్లిం మత పెద్దలు, పండితులతో సమావేశమయ్యారు.మూడున్నర గంటలకు పైగా జరిగిన ఈ రహస్య సమావేశానికి ఆల్-ఇండియా ఇమామ్ ఆర్గనైజేషన్ చీఫ్ ఇమామ్ ఉమర్ అహ్మద్ ఇలియాసి ఆతిథ్యం ఇచ్చారు.

మోహన్ భగవత్ జీతో సానుకూల చర్చలు జరిగాయి.ఈ చర్చలు దేశ ప్రయోజనాల కోసమే జరిగింది. భవిష్యత్తులో కూడా మేం ఇలాంటి సమావేశాలు కొనసాగిస్తామని ఆల్ ఇండియా ఇమామ్ ఆర్గనైజేషన్ చీఫ్ ఇమామ్ ఉమర్ అహ్మద్ ఇలియాసి అన్నారు. ఈ సమావేశంలో ముస్లిం ప్రతినిధులు ఆర్ఎస్ఎస్ నాయకుల ముందు అనేక అంశాలను లేవనెత్తారు. బుల్డోజర్ చర్యలు, గో రక్షణ పేరుతో ముస్లింలపై హింస, పెరుగుతున్న మూక హత్యాకాండ సంఘటనలు, దుకాణాల సైన్ బోర్డులను మత ప్రాతిపదికన లక్ష్యంగా చేసుకుంటున్న ధోరణిపై చర్చించారు.

ఈ సమస్య చుట్టూ ఉన్న సున్నితత్వాన్ని పరిష్కరించే లక్ష్యంతో ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలనేది డిమాండ్ చేశారు. ఈ విషయాలపై చర్య తీసుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి భగవత్ కృషి చేయాలని ముస్లిం నాయకులు కోరారు.

**శాంతి ప్రేమికుడిగా మోహన్ భగవత్ ..**

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ముస్లింలకు వ్యతిరేకంగా ఎప్పుడూ మాట్లాడని ఆధ్యాత్మిక,శాంతి ప్రేమికుడైన నాయకుడిగా ముస్లిం పెద్దలు అభివర్ణించారు. భగవత్ నిరంతరం సామరస్యం, పరస్పర గౌరవం కోసం వాదించారు. హిందువులు ,ముస్లింల DNA ఒకటేనని ,ముస్లింల సహకారం లేకుండా భారతదేశాన్ని ఊహించలేమని పేర్కొన్నారు.

ఉత్సాహవంతులైన హిందువులు ప్రతి మసీదు కింద ఆలయం కోసం వెతకకూడదన్న భగవత్ చేసిన వ్యాఖ్యను మౌలానా అబుల్ కలాం ఆజాద్ మేనల్లుడు ఫిరోజ్ బఖ్త్ అహ్మద్ గుర్తుచేసుకున్నారు. కొత్త ,ఏకీకృత భారతదేశ నిర్మాణానికి గతాన్ని సమాధి చేయాలన్న భగవత్ నమ్మకాన్ని సమర్థించాడు. బీజేపీ, ముస్లింలు ఇద్దరూ భారతదేశ భవిష్యత్తులో అంతర్భాగాలని అహ్మద్ నొక్కిచెప్పారు. ముస్లింలకు న్యాయమైన పాలన ,వ్యవస్థ నుంచి నమ్మకం అవసరమని ఆర్ఎస్ఎస్ ముస్లింలలో సద్భావనను పెంపొందించాలని అన్నారు.

ముస్లిం మత పెద్దలు మోహన్ భగవత్‌ను శాంతి ప్రేమికుడుగా, జాతి పితగా ప్రశంసించడం దేశంలో మత సామరస్యం పెంపొందించేందుకు జరుగుతున్న ప్రయత్నాలకు ఒక సంకేతం. ఈ సమావేశాలు, చర్చలు భవిష్యత్తులో వివిధ మతాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తాయని ఆశిస్తున్నారు. అయితే ఆర్ఎస్ఎస్ గత చరిత్ర, ప్రస్తుత వైఖరిపై ఇంకా భిన్నాభిప్రాయాలు ఉన్నాయి.

# రూ.5 కోట్ల ఇన్సూరెన్స్ డబ్బుల కోసం కాళ్లను తొలగించుకున్న వైద్యుడు

- బ్రిటన్‌లో వెలుగు చూసిన దారుణం
- హాని కలగకుండా కాళ్లను తొలగించుకోవడంపై వీడియోలను కొనుగోలు చేసిన నెయిల్
- ఆ తర్వాత ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసుకునే ప్రయత్నం
- కోర్టుకు వెళ్లిన ఇన్సూరెన్స్ సంస్థలు




**హైదరాబాద్ పెన్ పవర్:**బ్రిటన్‌లో బీమా సొమ్ము కోసం ఓ వైద్యు డు తన కాళ్లను తొలగించుకున్నాడు. 5 లక్షల పౌండ్లు వస్తాయన్న ఆశతో ఆయన రెండు మోకాళ్ల కింది భాగాన్ని తొలగించుకున్నాడు. భారతీయ కరెన్సీలో ఈ బీమా విలువ రూ. 5.4 కోట్లు. దీనిపై బీమా సంస్థలు కోర్టును ఆశ్రయించాయి. నెయిల్ హావర్ అనే వ్యక్తి ఉద్దేశపూర్వకంగానే తన రెండు మోకాళ్లను తొలగించుకున్నాడని బీమా సంస్థలు ఆరోపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ కేసు విచారణ దశలో ఉంది.

బీమా డబ్బుల కోసం ఇతరుల కాళ్లను కూడా తొలగించేలా మారియస్ గుత్సావ్ సన్ అనే వైద్యుడిని నెయిల్ ప్రోత్సహించారనే అభియోగాలు వచ్చాయి. దీంతో అధికారులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టారు. ఈ విచారణలో దిగ్భ్రాంతికర విషయాలు వెలుగులోకి వచ్చాయి.శరీరానికి హాని కలగకుండా మోకాళ్లను ఎలా తొలగించుకోవచ్చనే దానిపై నెయిల్ ఒక వెబ్‌సైట్ నుంచి కొన్ని వీడియోలను కొనుగోలు చేసినట్లు గుర్తించారు. వాటి ఆధారంగా మరో వైద్యుడి సహకారంతో తన రెండు కాళ్లను తొలగించుకున్నాడు. ఆ తర్వాత బీమా క్లెయిమ్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు.తనకు రక్తనాళాల సమస్య ఉందని, మోకాళ్లను తొలగించుకోకపోతే అది శరీరమంతా వ్యాపిస్తుందని బీమా సంస్థలను నమ్మించే ప్రయత్నం చేశాడు. అయితే, ముందుగా సమాచారం ఇవ్వలేదనే కారణంతో బీమా సంస్థలు అతని క్లెయిమ్‌లను తిరస్కరించాయి. అదే సమయంలో మారియస్ గుత్సావ్‌సన్ వ్యవహారం కూడా వెలుగులోకి రావడంతో పోలీసులు నెయిల్‌ను అరెస్టు చేశారు.

అయితే, ఇటీవల ఒక అంతర్జాతీయ మీడియాతో నెయిల్ మాట్లాడుతూ, తన అనారోగ్యం కారణంగానే కాళ్లు తొలగించుకోవాల్సి వచ్చిందని చెప్పాడు. వైద్య నిపుణుల సూచన మేరకు ఆపరేషన్ చేయించుకున్నట్లు తెలిపాడు. కాళ్లు ఉన్నప్పటి కంటే కోల్పోయిన తర్వాతనే తన జీవితం బాగుందని ఆయన పేర్కొన్నారు.

## అది ఏలియన్లకు చెందిన ఖగోళ వస్తువా?



**హైదరాబాద్ పెన్ పవర్:**మన సౌర వ్యవస్థలో ప్రవేశించిన ఓ అరుదైన ఖగోళ వస్తువు గ్రహాంతరవాసుల సాంకేతికత (ఏలియన్ టెక్నాలజీ)కి సంబంధించినది అయి ఉండవచ్చని హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రముఖ శాస్త్రవేత్త ఒకరు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వాదన ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

**ఏమిటా వస్తువు?**

ఆ వస్తువు పేరు 3I/ATLAS. ఇది సౌర వ్యవస్థ వెలుపల నుంచి వచ్చిన మూడవ వస్తువుగా గుర్తించారు. ఇది హైపర్బోలిక్ ఆకారంలో ప్రయాణిస్తుందని, సూర్యుని చుట్టూ మూసిన కక్ష్యలో తిరగదని నాసా వివరించింది. అంటే, ఇది మన సౌర వ్యవస్థ గుండా కేవలం వెళుతోందని, ఆపై అంతరిక్షంలోకి తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని అర్థం.

**శాస్త్రవేత్త వాదన ఏమిటి?**

హార్వర్డ్ సైద్ధాంతిక భౌతిక శాస్త్రవేత్త ప్రొఫెసర్ అవీ లోయెబ్ మాట్లాడుతూ, ఈ వస్తువును గ్రహాంతర నాగరికత పంపి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. 3I/ATLAS సూర్యుని చుట్టూ తిరిగే కక్ష్య భూమికి కేవలం 5 డిగ్రీల దూరంలో ఉండటం యాదృచ్ఛికంగా జరిగే అవకాశం కేవలం 0.2 శాతం మాత్రమేనని ఆయన అన్నారు. సుమారు 20 కిలోమీటర్ల వ్యాసంతో ఇది చాలా పెద్దదని, తోకచుక్క లక్షణాలు లేవని లోయెబ్ తెలిపారు. “ఇది గ్రహాంతర గ్రహశకలం కావడం చాలా పెద్దది. ఏలియన్ టెక్నాలజీ ఊహించినట్లుగా ఇది సౌర వ్యవస్థ లోపలి భాగాన్ని లక్ష్యంగా చేసుకుని ఉండవచ్చు” అని ఆయన పేర్కొన్నారు.

**ఇతరుల అభిప్రాయం**

అయితే, లోయెబ్ వాదనలపై ఇతర శాస్త్రవేత్తలు అంతగా ఏకీభవించడం లేదు. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ లో ప్లానెటరీ డిఫెన్స్ హెడ్ రిచర్డ్ మోయిస్ల్ మాట్లాడుతూ, అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం 3I/ATLAS కు సహజం కాని మూలాలను సూచించే ఎలాంటి సంకేతాలు లేవని తెలిపారు.ఈ వస్తువును చిలీలోని 3I/ATLAS టెలిస్కోప్ జూలై 1న కనుగొంది. దీని కూర్పు, నిర్మాణం, మూలం గురించి మరింత తెలుసుకోవడానికి శాస్త్రవేత్తలు హబుల్, జేమ్స్ వెబ్ టెలిస్కోప్‌లను ఉపయోగించి అధ్యయనం చేస్తున్నారు. ఇది ఈ ఏడాది అక్టోబర్ 29న సూర్యునికి దగ్గరగా చేరుకుంటుంది.